క్లుప్తంగా

సీలింగ్ ఫ్యాన్ అందజేత



తిరువూరు: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్, యామినీ లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహానందీశ్వరస్వామికి అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలోని శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జగ్గయ్యపేట అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్–1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి, రమేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయం



కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు)



కొలుసు పార్థసారథి (నూజివీడు)



వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం)

తిరువూరు/మైలవరం/నూజివీడు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. మే నెల 13వ తేదీన పోలింగ్ జరిగింది. 21 రోజుల అనంతరం మంగళవారం కౌటింగ్ జరిగింది. తిరువూరు కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, మైలవరం కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్, నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి విజయం సాధించారు.

21,874 ఓట్ల ఆధిక్యతతో కొలికపూడి గెలుపు

తిరువూరు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు గెలుపొందారు. మే 13న జరిగిన సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో పోటీపడిన టీడీపీ అభ్యర్థి శ్రీనివాసరావు 21,874 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. టీడీపీకి లక్షా719 ఓట్లు లభించగా, వైఎస్సార్ సీపీకి 78,845 ఓట్లు లభించాయి. వీటిలో 2,594 పోస్టల్ బ్యాలెట్లుండగా, టీడీపీకి 1562, వైఎస్సార్‌సీపీకి 972, బీఎస్పీకి 24, కాంగ్రెస్‌కు 23, భారత చైతన్య యువజన పార్టీకి 2, జనవాహిని పార్టీకి ఒక ఓటు లభించాయి. టీడీపీకి 54.91 శాతం, వైఎస్సార్ సీపీకి 42.99 శాతం ఓట్లు లభించాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

నూజివీడులో టీడీపీ అభ్యర్థి కొలుసు విజయం

నూజివీడు: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో నూజివీడు నుంచి టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి గెలుపొందారు. తన సమీప అభ్యర్థి, వైఎస్సార్ సీపీ నుంచి బరిలోకి దిగిన మేకా వెంకట ప్రతాప్ అప్పారావుపై 12,221 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 286 పోలింగ్ స్టేషన్లకు గాను 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపును నిర్వహించారు. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి కౌంటింగ్ ఏజెంట్లందరూ ఉదయం ఏడు గంటల కల్లా చేరుకున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ప్రారంభించి, ఆ తరువాత ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఓట్ల లెక్కింపు 21 రౌండ్లు కొనసాగగా ఐదు రౌండ్లలో మాత్రమే ఎమ్మెల్యే ప్రతాప్‌కు మెజారిటీ రాగా, మిగిలిన 16 రౌండ్లలో కొలుసు పార్థసారథికి మెజారిటీ లభించింది. పార్థసారథికి మొత్తం ఓట్లు 1,07,303 ఓట్లు రాగా, ప్రతాప్ అప్పారావుకు 95,082 ఓట్లు లభించాయి. పోస్టల్ బ్యాలెట్‌లో కొలుసుకి 926 రాగా, ప్రతాప్‌కు 769 వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ల మెజారిటీ కూడా కలిపితే పార్థసారథి 12,378 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

మైలవరంలో వసంత విజయం

ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయం సాధించారు. తన ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుపై 42,829 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సర్నాల తిరుపతిరావుకు 22 రౌండ్లలో 94,509 ఓట్లు లభించాయి. వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు 1,37,338 ఓట్లు రావడంతో విజయం వరించింది.

తిరువూరు నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్‌సీపీకి వచ్చిన ఓట్లు	మెజారిటీ
1	5,720	5,088	632
2	5,285	5,331	954
3	5,210	4,862	348
4	6,011	4,054	1957
5	5,740	5,032	708
6	6,851	5,569	1,282
7	6,204	3,508	2,696
8	7,492	4,167	3,325
9	5,112	4,823	289
10	5,677	5,130	547
11	4,818	4,179	639
12	5,375	4,068	1,307
13	7,042	3,969	3,073
14	6,052	5,055	997
15	6,551	5,207	1344
16	5,265	5,051	2,14
17	4,456	3,452	1,004
18	296	328	32
పోస్టల్ బ్యాలెట్	1,562	972	590
మొత్తం	1,00,719	78,845	21,874

నూజివీడు నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్ సీపీకి వచ్చిన ఓట్లు	మెజారిటీ
1	4,858	5,254	396
2	5,319	5,245	74
3	6,142	5,283	859
4	5,174	4,135	1,039
5	5,272	4,773	499
6	4,520	4,203	317
7	5,557	5,119	438
8	4,869	4,950	81
9	4,659	4,651	8
10	4,433	5,071	638
11	5,694	4,019	1,675
12	3,924	3,971	47
13	5,496	3,732	1,764
14	5,352	4,118	1,234
15	5,454	4,980	474
16	5,879	4,961	918
17	5,201	4,647	554
18	5,794	4,949	845
19	6,029	4,634	1395
20	5,535	4,398	1,137
21	2,142	1,989	153

మైలవరం నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్ సీపీకి వచ్చిన ఓట్లు	మెజార్టీ
1	5,720	4,686	1,034
2	4,761	4,840	79
3	5,173	4,588	585
4	5,716	5,218	498
5	6,178	6,157	21
6	5,391	4,881	510
7	7,095	4,238	2,857
8	6,813	4,397	2,416
9	5,733	5,379	354
10	5,698	4,675	1,023
11	6,440	4,987	1,453
12	7,807	4,144	3,663
13	5,330	3,859	1,471
14	6,697	4,826	1,871
15	7,025	4,084	2,941
16	6,309	2,911	3,398
17	7,545	3,640	3,905
18	6,019	4,162	1,857
19	8,399	3,707	4,692
20	7,658	4,175	3,483
21	7,590	3,544	4,046
22	978	509	469
పోస్టల్	1,463	902	561
మొత్తం	1,37,338	94,509	42,829

వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై రాళ్లతో దాడి



టీడీపీ కార్యకర్తలు విసిరిన రాళ్లను చూపిస్తున్న బాధితుడు రామకృష్ణారెడ్డి

చిలుకూరివారిగూడెం(మైలవరం): వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై కొందరు రాళ్లు రువ్విన ఘటన చిలుకూరువారిగూడెంలో ఆదివారం జరిగింది. మైలవరం మండలం పుల్లూరు శివారు చిలుకూరు వారిగూడెంలో నివాసం ఉంటున్న పుల్లూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణారెడ్డి ఇంటిపై టీడీపీకి చెందిన కొంతమంది రాళ్లు రువ్వారు. కౌంటింగ్‌లో టీడీపీకి మెజారిటీ రావడంతో అధికారంలోకి వస్తున్నామన్న నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని బాధితుడు చెబుతున్నారు. రామకృష్ణారెడ్డి బయటికి వచ్చి చూడగా టీడీపీ కార్యకర్తలు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరుగలేదు. రాళ్లు విసిరిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదులో కోరారు.

పర్యావరణపై అవగాహన అవసరం

ఆగిరిపల్లి: పర్యావరణపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి పచ్చదనాన్ని రక్షించడానికి విద్యార్థులు ముందుకు రావాలని మండల విద్యా శాఖాధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మైలవరంలో లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న విద్యార్థులు



మైలవరంలో మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మైలవరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. రవికుమార్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి, కథలు చెప్పించారు. వ్యాయామోపాధ్యాయులు రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, వాటి గురించి వివరించారు. అనంతరం మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



శిక్షణ పొందిన విద్యార్థులతో కోచ్ రాజు, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్

కంకిపాడు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్‌ఎంకే హైస్కూల్ ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్‌ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక వికాసం, దృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

● సంధ్యా సమయాన..



నగరంలో మంగళవారం సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో ఆకాశం అరుణార్ణవమైంది. ఈ సుందర దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.

పోలీసు ఆంక్షలతో నిర్మానుష్యం



తిరువూరు మెయిన్ రోడ్డులో మూసివేసిన దుకాణాలతో నిర్మానుష్యం



నిర్మానుష్యంగా మారిన ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్

తిరువూరు: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు మంగళవారం 144 సెక్షన్ విధించారు. తెల్లవారుఝాము నుంచే పోలీసులు గస్తీ తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు. దుకాణాలు, హోటళ్లు, ప్రైవేటు వ్యాపార సంస్థలను మూసివేయించారు. ఆర్టీసీ బస్సులు మాత్రం యథావిధిగా తిరిగాయి. పోలీసు ఆంక్షలతో తిరువూరు పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.

● **ఇబ్రహీంపట్నం:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంఛనీయ ఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ఆంక్షలు విధించింది. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచిపోయింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలను సైతం మూయించారు.

పాల కేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200 మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీసుల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి రాలేదు.

నిత్యాన్నదానానికి రూ. 50 వేల విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు



ఉంగుటూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



తెన్నేరు గ్రంథాలయంలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఉంగుటూరు: మండలంలోని జిల్లా శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. శిబిరాలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తేలప్రోలు, ఉంగుటూరు, ఆత్కూరు, మానికొండ గ్రామాల్లోని గ్రంథాలయల్లో విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు, న్యూస్ పేపర్ చదివించారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్, స్నేక్ అండ్ లేడర్, లెమన్ స్పూన్ వంటి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును

కంకిపాడు: వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును పెరుగుతుందని తెన్నేరు గ్రంథాలయాధికారి ఎస్. సునీత అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా తెన్నేరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. భగవద్గీత శ్లోకాల పారాయణం, కథల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సునీత మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. వేసవి శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు.

సోషల్ మీడియాపై నిఘా ఉంచాం

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఆరుద్రకు ఘన నివాళి

గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

క్లుప్తంగా

సీలింగ్ ఫ్యాన్ అందజేత



తిరువూరు: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజనేయునికి తమలపాకులతో పూజలు వైభవంగా జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు ఉయ్యాల దుర్గాప్రసాద్, యామినీ లక్ష్మి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహానందీశ్వరస్వామికి అభిషేకం



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపార్వతి సమేత శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీమహానందీశ్వర స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఈఓ ఎం.గంగాధరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలోని శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జగ్గయ్యపేట అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్–1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి, రమేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయం



కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు) | కొలుసు పార్థసారథి (నూజివీడు) | వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం)

తిరువూరు నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్‌సీపీకి వచ్చిన ఓట్లు	మెజారిటీ
1	5,720	5,088	632
2	5,285	5,331	954
3	5,210	4,862	348
4	6,011	4,054	1957
5	5,740	5,032	708
6	6,851	5,569	1,282
7	6,204	3,508	2,696
8	7,492	4,167	3,325
9	5,112	4,823	289
10	5,677	5,130	547
11	4,818	4,179	639
12	5,375	4,068	1,307
13	7,042	3,969	3,073
14	6,052	5,055	997
15	6,551	5,207	1344
16	5,265	5,051	2,14
17	4,456	3,452	1,004
18	296	328	32
పోస్టల్ బ్యాలెట్	1,562	972	590
మొత్తం	1,00,719	78,845	21,874

నూజివీడు నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్ సీపీకి వచ్చిన ఓట్లు	మెజారిటీ
1	4,858	5,254	396
2	5,319	5,245	74
3	6,142	5,283	859
4	5,174	4,135	1,039
5	5,272	4,773	499
6	4,520	4,203	317
7	5,557	5,119	438
8	4,869	4,950	81
9	4,659	4,651	8
10	4,433	5,071	638
11	5,694	4,019	1,675
12	3,924	3,971	47
13	5,496	3,732	1,764
14	5,352	4,118	1,234
15	5,454	4,980	474
16	5,879	4,961	918
17	5,201	4,647	554
18	5,794	4,949	845
19	6,029	4,634	1395
20	5,535	4,398	1,137
21	2,142	1,989	153

మైలవరం నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు

రౌండ్	టీడీపీకి వచ్చిన ఓట్లు	వైఎస్సార్ సీపీకి వచ్చిన ఓట్లు	మెజార్టీ
1	5,720	4,686	1,034
2	4,761	4,840	79
3	5,173	4,588	585
4	5,716	5,218	498
5	6,178	6,157	21
6	5,391	4,881	510
7	7,095	4,238	2,857
8	6,813	4,397	2,416
9	5,733	5,379	354
10	5,698	4,675	1,023
11	6,440	4,987	1,453
12	7,807	4,144	3,663
13	5,330	3,859	1,471
14	6,697	4,826	1,871
15	7,025	4,084	2,941
16	6,309	2,911	3,398
17	7,545	3,640	3,905
18	6,019	4,162	1,857
19	8,399	3,707	4,692
20	7,658	4,175	3,483
21	7,590	3,544	4,046
22	978	509	469
పోస్టల్	1,463	902	561
మొత్తం	1,37,338	94,509	42,829

తిరువూరు/మైలవరం/నూజివీడు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. మే నెల 13వ తేదీన పోలింగ్ జరిగింది. 21 రోజుల అనంతరం మంగళవారం కౌటింగ్ జరిగింది. తిరువూరు కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, మైలవరం కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్, నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి విజయం సాధించారు.

21,874 ఓట్ల ఆధిక్యతతో కొలికపూడి గెలుపు

తిరువూరు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు గెలుపొందారు. మే 13న జరిగిన సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసుతో పోటీపడిన టీడీపీ అభ్యర్థి శ్రీనివాసరావు 21,874 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. టీడీపీకి లక్షా719 ఓట్లు లభించగా, వైఎస్సార్ సీపీకి 78,845 ఓట్లు లభించాయి. వీటిలో 2,594 పోస్టల్ బ్యాలెట్లుండగా, టీడీపీకి 1562, వైఎస్సార్‌సీపీకి 972, బీఎస్పీకి 24, కాంగ్రెస్‌కు 23, భారత చైతన్య యువజన పార్టీకి 2, జనవాహిని పార్టీకి ఒక ఓటు లభించాయి. టీడీపీకి 54.91 శాతం, వైఎస్సార్ సీపీకి 42.99 శాతం ఓట్లు లభించాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

నూజివీడులో టీడీపీ అభ్యర్థి కొలుసు విజయం

నూజివీడు: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో నూజివీడు నుంచి టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి గెలుపొందారు. తన సమీప అభ్యర్థి, వైఎస్సార్ సీపీ నుంచి బరిలోకి దిగిన మేకా వెంకట ప్రతాప్ అప్పారావుపై 12,221 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 286 పోలింగ్ స్టేషన్లకు గాను 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపును నిర్వహించారు. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి కౌంటింగ్ ఏజెంట్లందరూ ఉదయం ఏడు గంటల కల్లా చేరుకున్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ప్రారంభించి, ఆ తరువాత ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. ఓట్ల లెక్కింపు 21 రౌండ్లు కొనసాగగా ఐదు రౌండ్లలో మాత్రమే ఎమ్మెల్యే ప్రతాప్‌కు మెజారిటీ రాగా, మిగిలిన 16 రౌండ్లలో కొలుసు పార్థసారథికి మెజారిటీ లభించింది. పార్థసారథికి మొత్తం ఓట్లు 1,07,303 ఓట్లు రాగా, ప్రతాప్ అప్పారావుకు 95,082 ఓట్లు లభించాయి. పోస్టల్ బ్యాలెట్‌లో కొలుసుకి 926 రాగా, ప్రతాప్‌కు 769 వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ల మెజారిటీ కూడా కలిపితే పార్థసారథి 12,378 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

మైలవరంలో వసంత విజయం

ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయం సాధించారు. తన ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుపై 42,829 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సర్నాల తిరుపతిరావుకు 22 రౌండ్లలో 94,509 ఓట్లు లభించాయి. వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు 1,37,338 ఓట్లు రావడంతో విజయం వరించింది.

వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై రాళ్లతో దాడి



టీడీపీ కార్యకర్తలు విసిరిన రాళ్లను చూపిస్తున్న బాధితుడు రామకృష్ణారెడ్డి

చిలుకూరివారిగూడెం(మైలవరం): వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై కొందరు రాళ్లు రువ్విన ఘటన చిలుకూరువారిగూడెంలో ఆదివారం జరిగింది. మైలవరం మండలం పుల్లూరు శివారు చిలుకూరు వారిగూడెంలో నివాసం ఉంటున్న పుల్లూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణారెడ్డి ఇంటిపై టీడీపీకి చెందిన కొంతమంది రాళ్లు రువ్వారు. కౌంటింగ్‌లో టీడీపీకి మెజారిటీ రావడంతో అధికారంలోకి వస్తున్నామన్న నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని బాధితుడు చెబుతున్నారు. రామకృష్ణారెడ్డి బయటికి వచ్చి చూడగా టీడీపీ కార్యకర్తలు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరుగలేదు. రాళ్లు విసిరిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదులో కోరారు.

పర్యావరణపై అవగాహన అవసరం

ఆగిరిపల్లి: పర్యావరణపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి పచ్చదనాన్ని రక్షించడానికి విద్యార్థులు ముందుకు రావాలని మండల విద్యా శాఖాధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మైలవరంలో లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న విద్యార్థులు



మైలవరంలో మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మైలవరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. రవికుమార్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి, కథలు చెప్పించారు. వ్యాయామోపాధ్యాయులు రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, వాటి గురించి వివరించారు. అనంతరం మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



శిక్షణ పొందిన విద్యార్థులతో కోచ్ రాజు, ప్రిన్సిపాల్ సుకమిత్ కౌర్

కంకిపాడు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గోసాల హెచ్ఎంకే హైస్కూల్ ప్రిన్సిపాల్ సుకమిత్ కౌర్ అన్నారు. జిల్లా క్రీడా సాధికార సంస్థ పర్యవేక్షణలో హెచ్ఎంకే స్కూల్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, వాలీబాల్, ఇతర క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుకమిత్ కౌర్ పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక వికాసం, దృఢత్వం ఏర్పడతాయన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

● సంధ్యా సమయాన..



నగరంలో మంగళవారం సాయంత్రం సూర్యాస్తమయం సమయంలో ఆకాశం అరుణార్ణవమైంది. ఈ సుందర దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.

పోలీసు ఆంక్షలతో నిర్మానుష్యం



తిరువూరు మెయిన్ రోడ్డులో మూసివేసిన దుకాణాలతో నిర్మానుష్యం



నిర్మానుష్యంగా మారిన ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్

తిరువూరు: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు మంగళవారం 144 సెక్షన్ విధించారు. తెల్లవారుఝాము నుంచే పోలీసులు గస్తీ తిరుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు. దుకాణాలు, హోటళ్లు, ప్రైవేటు వ్యాపార సంస్థలను మూసివేయించారు. ఆర్టీసీ బస్సులు మాత్రం యథావిధిగా తిరిగాయి. పోలీసు ఆంక్షలతో తిరువూరు పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.

● **ఇబ్రహీంపట్నం:** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంఛనీయ ఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తుతో పాటు ఆంక్షలు విధించింది. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచిపోయింది. ఇబ్రహీంపట్న రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలను సైతం మూయించారు. పాల కేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200 మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీసుల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి రాలేదు.

నిత్యాన్నదానానికి రూ. 50 వేల విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు



ఉంగుటూరులో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



తెన్నేరు గ్రంథాలయంలో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఉంగుటూరు: మండలంలోని జిల్లా శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు మంగళవారం ఉత్సాహంగా కొనసాగాయి. శిబిరాలకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తేలప్రోలు, ఉంగుటూరు, ఆత్కూరు, మానికొండ గ్రామాల్లోని గ్రంథాలయల్లో విద్యార్థులతో పుస్తక పఠనం, కథలు, న్యూస్ పేపర్ చదివించారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్, స్నేక్ అండ్ లేడర్, లెమన్ స్పూన్ వంటి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును

కంకిపాడు: వేసవి శిబిరాలతో నైపుణ్యాలకు పదును పెరుగుతుందని తెన్నేరు గ్రంథాలయాధికారి ఎస్. సునీత అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా తెన్నేరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహించారు. భగవద్గీత శ్లోకాల పారాయణం, కథల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సునీత మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని సూచించారు. వేసవి శిబిరాన్ని ఆమె పర్యవేక్షించారు.

సోషల్ మీడియాపై నిఘా ఉంచాం

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఆరుద్రకు ఘన నివాళి

గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, అరుణ, నాయకులు వీరమ్మ, ప్రభుదాసు, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.